ఈ-పేపర్ తెలుగు డైలీ
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

శబరిమల భక్తులకు రైల్వేశాఖ బిగ్ అలర్ట్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 03: అయ్యప్పస్వామిని దర్శించుకునేందుకు.. తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమల కు వెళ్లే భక్తులకు దక్షిణ మధ్య రైల్వే కీలక సూచన చేసింది. భక్తులు రైళ్లలో ఎలాంటి పూజా కార్యక్రమాలు నిర్వహించకూడదని.. కర్పూరం వెలిగించవద్దని విజ్ఞప్తి చేసింది. యాత్రికులు కోచ్‌ల లోపల పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. అందులో భాగంగా కర్పూరం వెలిగించడం, హారతులు ఇవ్వడం, అగరబత్తులు, సాంబ్రాణి వెలిగించడం వంటివి చేస్తున్నట్టు రైల్వే అధికారుల దృష్టికి వచ్చినట్టు తెలిపింది. ఇలాంటి కార్యక్రమాల వలన ఒకోసారి తీవ్ర అగ్ని ప్రమాదం జరిగే అవకాశం ఉన్నం దున, రైళ్లలోఅలాంటివి చేయొద్దని ప్రయాణికులక విన్నవించింది.

మరో ఘనత సాధించేందుకు అడుగు దూరంలో ఇస్రో.. ఏకంగా సూర్యుడిపై అధ్యయనం కోసం..!

2లో

చిన్న పోరన్ని ప్రేమలో దింపిన 25 ఏండ్ల టీచర్.. సీన్ కట్ చేస్తే..!

3లో

మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నీవీస్ పేరు ఖరారు..!.

3లో

న్యూయార్క్, టోక్యోతోనే హైదరాబాద్ పోటీ..

రూ.5827 కోట్ల అభివృద్ధి పనులు షురూ: సీఎం రేవంత్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 03: ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవెలప్మెంట్ విభాగం పరిధిలో రూ.5827 కోట్లతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు. జీహెచ్ఎంసీ పరిధిలో హెచ్ సీ ఐ టీ ఐ ఫేజ్-1లో రూ.3446 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఇప్పటికే ఈ పనులకు రేవంత్ రెడ్డి సర్కార్.. పరిపాలన అనుమతులు మంజూరయ్యాయి. రహదారులు, జంక్షన్ల సుందరీకరణకు రూ.150 కోట్ల పనులకు శంకుస్థాపన చేయగా.. సిటీలో వరదనీరు నిలవకుండా వర్షపు నీటి సంరక్షణ, వరద నీటిని నియంత్రించే పనులకు రూ.17 కోట్ల అంచనాలతో చేపట్టే పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

2

హైదరబాద్ అభివృద్ధికి కేబినేట్ సబ్ కమిటీ ఏర్పాటు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 03: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యి ఏడాది పూర్తయిన సందర్భంగా జరుపుతున్న ప్రజా పాలన విజయోత్సవాల్లో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. హైదరాబాద్ అభివృద్ధికి రూ.7 వేల కోట్లతో ప్రణాళికలు చేపట్టామని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు హైదరాబాద్ అభివృద్ధికి అడ్డుపడుతున్నాయని, ఎవ్వరు అడ్డుపడినా ఆగేది లేదని స్పష్టం చేశారు. కిషన్ రెడ్డి మూసి నిద్ర చేయడం కాదని, మూసీ ప్రక్షాళనకు మోడీ నుంచి నిధులు రాబట్టాలని సవాల్ విసిరారు. హైదరాబాద్ అభివృద్ధిపై

మిగతా 2లో

మూసీలో ఆత్మహత్య చేసుకున్నా నిన్ను పట్టించుకోరు..

కిషన్ రెడ్డిపై సీఎం ఫైర్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 03: శిల్పారామం, ట్యాంక్‌బండ్, హైటెక్‌సిటీ వద్ద సెల్ఫీలు దిగుతూ సెల్ఫ్ డబ్బాలు కొడుతున్నారని కానీ ఇదంతా గతంలో కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిపై గత ముఖ్యమంత్రి కేసీఆర్ , గత మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప సిటీలో కనీసం డ్రైనేజీ కాల్వలను కూడా తవ్వించలేకపోయారని విమర్శించారు. వాళ్లు చేసిన వెధవ పనులకు ఫామ్‌హౌస్‌లో పడుకున్నారని వారి గురించి మాట్లాడటం కూడా దండగేనని ఘాటు విమర్శలు చేశారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఇవాళ హైదరాబాద్ ఐమ్యాక్స్ సమీపంలోని హెచ్ఎండీఏ మైదానంలో జరిగిన హైదరాబాద్ రైజింగ్ వేడుకలను సీఎం ప్రారంభించారు. సిటీలో ఫ్లైఓవర్స్, అండర్ పాస్, ఆర్ యూబీ, ఆర్వోబీలకు

మిగతా 2లో

సీఎం రేవంత్‌ను కలిసిన తలసాని.. ఎందుకంటే...!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 03: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నిత్యం విమర్శలు గుప్పిస్తోంది.. బీఆర్ఎస్ నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర పదజాలంతో విరుచుకుపడుతున్నారు. ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా జనాలతో కలిసి ఆ పార్టీ నేతలు ఆందోళనలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి తలసాని భేటీ అయ్యారు. తన సోదరుడి కుమార్తె వివాహానికి రావాలంటూ రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. పెళ్లి పత్రిక అందించి, చిరునవ్వులతో చేతులు కలిపారు. దీనికి సంబంధించిన ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

పౌర హక్కుల రక్షకులుగా కొత్త క్రిమినల్ చట్టాలు : ప్రధాని మోదీ

ఇయ్యాల్టి న్యూస్, చండీగడ్, డిసెంబర్ 03: దేశంలో తీసుకొచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలు పౌరుల హక్కుల రక్షకులుగా మారాయని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. ఐపీసీ సహా పాత చట్టాలను బ్రిటిషర్లు, భారత్‌లో వారి దౌర్జన్యాలు, దోపిడీలకు అనుకూలంగా రూపొందించుకున్నారని అన్నారు. మూడు చట్టాలను దేశంలో వంద శాతం అమలు చేసి మొదటి అడ్మినిస్ట్రేటివ్ యూనిట్‌గా నిలిచిన చండీగఢ్‌లో పర్యటించిన మోదీ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. అంతేకాకుండా ఆ 3 కొత్త క్రిమినల్ చట్టాలను జాతికి అంకితం చేశారు.'పాత వ్యవస్థలో న్యాయప్రక్రియ కూడా ఒక శిక్షగానే ఉండేది. ఆరోగ్యకరమైన సమాజంలో చట్టం అనేది మనకు బలాన్ని ఇవ్వాలి. కానీ ఐపీసీలో చట్టం పట్ల భయం మాత్రమే

మిగతా 2లో

హైడ్రాకు రూ.50 కోట్ల నిధులు విడుదల

- అందుకోసం వాడుకోవచ్చని చెప్పిన సర్కార్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 03: రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాకు నిధులు విడుదల చేసింది. నగరంలో ప్రభుత్వ స్థలాలు, పార్క్‌ల పరిరక్షణ, చెరువుల పునరుద్ధరణ, విపత్తు నిర్వహణ కోసం పని చేస్తున్న హైడ్రాకు రూ.50 కోట్లను విడుదల చేస్తూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు. హైడ్రా కార్యాలయ నిర్వహణ, కొత్త వాహనాల కొనుగోలుతో పాటు ఇప్పటి వరకు కూల్చివేతలకు సంబంధించిన బిల్లులు చెల్లించేందుకు ఈ నిధులు ఖర్చు చేసుకోవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బడ్జెట్‌లో హైడ్రాకు రూ.200 కోట్లు కేటాయించిన ప్రభుత్వం, తాజాగా రూ.50 కోట్లు విడుదల చేయడంతో హైడ్రాకు ఆర్థికంగా మరింత బలం చేకూరనుంది.

నువ్వు లక్ష కేసులు పెట్టించినా సరే.. ప్రజా కోర్టులో నీకు శిక్ష పడేంత వరకు ఆగను..

- సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఫైర్

2

శ్రీకాంతాచారి ప్రాణత్యాగం తెలంగాణ ఎన్నటికి మరువదు : కేటీఆర్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 03 : తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంతాచారి అమరత్వం గొప్పదని.. ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయనకు మంగళవారం ఎక్స్ వేదికగా కేటీఆర్ జోహార్లు అర్పిస్తున్నట్లుగా తెలిపారు. శ్రీకాంతాచారి ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిందని గుర్తు చేసుకున్నారు.తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండను, కేసీఆర్ అరెస్ట్ ను చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతాచారి అగ్నికి అహుతి అయ్యి అమరుడయ్యాడన్నారు. రాష్ట్ర సాధన కోసం బలిదానమైన శ్రీకాంత్ చారికి తెలంగాణ సమాజం జోహార్లు అర్పిస్తుందని పేర్కొన్నారు.

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్
ఈ-పేపర్ తెలుగు డైలీ
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
బుధవారం 04 -12-2024

కోరిక తీర్చుకున్నడు.. మోజు తీరాక తీరా...? పాపం ఆ యువతి..?

ఇయ్యాల్టి న్యూస్, పెద్దపల్లి, డిసెంబర్ 03: నువ్వు నాకు నచ్చావు అన్నాడు, నువ్వు లేక నేను లేనని మాయ మాటలు చెప్పాడు. మోజు తీరిన తరువాత మాట మార్చాడు. పెళ్లి పేరు చెప్పగానే.. దాటవేస్తున్నాడు. దీంతో.మోసపోయిన ప్రియురాలు ప్రియుడు ఇంటి ఎదుట బైఠాయించింది. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామానికి చెందిన అనిల్, అదే గ్రామానికి చెందిన ప్రత్యూష పరిచయం ఏర్పడింది. తరువాత ఈ పరిచయం.. ప్రేమ గా మారింది. నాలుగేళ్లుగా ఈ ప్రేమ వ్యవహారం కొనసాగుతుంది. ప్రత్యూషకు అనిల్ పెళ్లి చేసుకుంటానని మాట ఇచ్చాడు. ఆ తర్వాత శారీరకంగా కలిశారు. మోజు తీరిన తరువాత పెళ్లి మాట ఎత్తేసరికి ముఖం చాటేస్తున్నాడు. ఎన్ని సార్లు అడిగిన సమాధానం రావడం లేదు. దీంతో తనకు న్యాయం చేయాలంటూ ప్రత్యూష.. ప్రియుడి ఇంటి ఎదుట బైఠాయించింది. ఈ యువతి ఆందోళనకు మహిళా సంఘాలు గ్రామస్తులు మద్దతు పలుకుతున్నారు. అయితే అనిల్ ఇంటికి తాళం వేసి, పరారీలో ఉన్నాడు. ప్రత్యూషకు న్యాయం జరిగే వరకూ దీక్ష విరమించేది లేదంటూ భీష్మించుకుని కూర్చున్నారు మహిళా సంఘాలు, గ్రామస్తులు. తనకు న్యాయం చేసే వరకు ఆందోళన కొనసాగిస్తానని స్పష్టం చేశారు.. అతనినే పెళ్లి చేసుకుంటానని.. లేదంటే ఇక్కడి నుంచి కదలనని చెబుతుంది యువతి.

నువ్వు లక్ష కేసులు పెట్టించినా సరే..
ప్రజా కోర్టులో నీకు శిక్ష పడేంత వరకు ఆగను..

- సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఫైర్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 03: సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. మిస్టర్ రేవంత్ రెడ్డి అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్వస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీ మీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావని మండిపడ్డారు. నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడమని విమర్శించారు. రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేసినవు అని అన్నందుకు యాదగిరి గుట్ట పోలీసు స్టేషన్‌లో తనపై తప్పుడు కేసు పెట్టించాడని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఇచ్చిన హామీలను ఎగవేస్తున్న నిన్ను ఎగవేతల రేవంత్ రెడ్డి అని అన్నందుకు బేగం బజార్ పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించినవని అన్నారు. సోషల్ మీడియాలో ఎవరో పెట్టిన పోస్టుకు సైబర్ క్రైం పోలీసు స్టేషన్ లో నా మీద సంబంధం లేని కేసు పెట్టించినవని విమర్శించారు. పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే కోడిగుడ్డుమీద ఈకలు పీకి, తలాతోక లేని కేసొకటి మానకొండూరులో అక్రమ కేసు పెట్టించినవని అన్నారు. నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారని తెలిపారు.

మరో ఘనత సాధించేందుకు అడుగు దూరంలో ఇస్రో..
ఏకంగా సూర్యుడిపె అధ్యయనం కోసం..!

ఇయ్యాల్టి న్యూస్, ఇస్రో, డిసెంబర్ 03: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) మరో కమర్షియల్ రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ భారత్‌కు చెందిన న్యూ స్పేస్ ఇండియా లిమిటడ్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా యూరోపియన్ ఏజెన్సీ కి చెందిన ప్రోబా-3 ఉపగ్రహాన్ని ఇస్రో శ్రీహరికోట నుండి డిసెంబర్ నాలుగవ తేదీ సాయంత్రం నింగిలోకి పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు పీఎస్ఎల్వీ-సి59 రాకెట్ ప్రయోగాన్ని ప్రయోగించనున్నారు.తిరుపతి జిల్లా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుండి డిసెంబర్ 4వ తేదీ సాయంత్రం నాలుగు గంటల 8 నిమిషాలకు శ్రీహరికోట నుండి పీఎస్ఎల్వీ సి-59 వాహక నౌక ద్వారా భూమి నుండి 60 వేల కిలోమీటర్లు ఎత్తులో భూ ఆకర్షణ శక్తి తక్కువగా ఉన్న కక్షలోకి దూసుకెళ్లనుంది. ఈ ప్రోబా..3 సాటిలైట్‌ను ఇస్రో శాస్త్రవేత్తలు నింగిలోకి పంపనన్నారు. ఈ ప్రయోగానికి సంబంధించి కౌంట్ డౌన్ ప్రక్రియ డిసెంబర్ మూడవ తేదీన మధ్యాహ్నం రెండు గంటల 38 నిమిషాలకు శ్రీహరికోటలోని మొదటి రాకెట్ ప్రయోగ వేదిక నుండి కౌంట్ డౌన్ ప్రక్రియను మొదలుపెట్టనున్నారు ఇస్రో శాస్త్రవేత్తలు.ఈ కౌంట్ డౌన్ ప్రక్రియ 25 గంటల 30 నిమిషాల పాటు కొనసాగిన పిమ్మట డిసెంబర్ 4వ తేదీ సాయంత్రం నాలుగు గంటల 8 నిమిషాలకు పిఎస్ఎల్వీ-సి59 రాకెట్ ద్వారా ప్రోబా..3 సాటిలైట్లు నిర్దేశించిన కక్షలోకి ప్రవేశపెట్టనున్నారు. ఈ ప్రయోగం ద్వారా యూరోపియన్ దేశానికి చెందిన రెండు ఉపగ్రహాలను ఈ ప్రోబా..3 ఉపగ్రహంలో అమర్చి నింగిలోకి పంపనున్నారు ఇస్రో శాస్త్రవేత్తలు. ఇందులో ఒకటి ఓకల్టర్ సాటిలైట్ మరొకటి కరోనా గ్రాఫ్ శాటిలైట్ అనే ఈ రెండు ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. ఈ పీఎస్ ఎల్ వీ-సీ59 రాకెట్ ప్రయోగం ద్వారా భూమి నుండి 30 వేల కిలోమీటర్ల ఎత్తునుండి 60 వేల కిలోమీటర్లు ఎత్తులోని గురుత్వాకర్షణ శక్తి చాలా తక్కువగా ఉన్న కక్షలోకి ఈ రెండు ఉపగ్రహాలను ప్రవేశపెట్టనున్నారు.

ఈ పిఎస్ఎల్వి- సి59 రాకెట్ ప్రయోగం పూర్తిగా విదేశీ రాకెట్ ప్రయోగం. పూర్తి కమర్షియల్ రాకెట్ ప్రయోగం.అయితే, ఈ ప్రోబా..3 శాటిలైట్ పూర్తిగా సూర్యునిపై పరిశోధనలు చేసేందుకు యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ ప్రయోగిస్తున్న రాకెట్. ఇదిలా ఉండగా ఇస్రో ఇప్పటికే చంద్రయాన్ లాంటి ప్రయోగాలు చేపట్టి చంద్రునిపై ఎన్నో పరిశోధనలు చేసింది. అలాగే సూర్యునిపై పరిశోధనల కోసం ఆదిత్య యల్ వన్ రాకెట్ ప్రయోగం చేపట్టి, సూర్యునిపై కూడా పరిశోధనలు చేపట్టింది. అయితే ప్రస్తుతం ఈ పి ఎస్ ఎల్ వి %-% సి59 రాకెట్ ప్రయోగం ద్వారా యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ రూపొందించిన ప్రోబా..3 మన దేశానికి చెందిన పిఎస్ఎల్వి సి 59 రాకెట్ ద్వారా ప్రయోగించడం విషయం.

హైదరబాద్ అభివృద్ధికి కేబినేట్ సబ్ కమిటీ ఏర్పాటు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ వేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వేదిక మీదుగా ప్రకటించారు. ఈ కమిటీలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు సభ్యులుగా ఉంటారని తెలియజేశారు. కేబినెట్ సబ్ కమిటీ నేతృత్వంలో నిర్వహించే అఖిలపక్ష సమావేశానికి విపక్ష నేతలంతా రావాలని పిలుపునిచ్చారు. అఖిలపక్ష సమావేశంలో నగర అభివృద్ధికి మంచి మనసుతో సలహాలు సూచనలు ఇవ్వాలని సీఎం వెల్లడించారు.

హరీశ్ రావుపై పంజాగుట్ట పీఎస్‌లో కేసు నమోదు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 03: మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుపై కేసు నమోదయింది. పంజాగుట్ట పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. సిద్దిపేటకు చెందిన చక్రధర్ అనే వ్యక్తి ఫిర్యాదుతో కేసు నమోదయింది. తన ఫోన్ ట్యాపింగ్ చేశారని, అక్రమ కేసులు పెట్టి వేధించారని ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు. దీంతో, ఆయనపై సెక్షన్లు 120(బీ), 386, 409, 506, రెడ్ విత్ 34, ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. హరీశ్ తో పాటు అప్పటి టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావుపై కూడా కేసు నమోదయింది.

ఏపీ కేబినెట్ సమావేశం..
కీలక నిర్ణయాలు ఇవే..?

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 03: ఏపీ రాజధాని అమరావతిలో మంగళవారం ఉదయం ప్రారంభం అయిన ఏపీ కేబినెట్ సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు ముగిసింది. ఈ కేబినెట్ సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , హోమ్ మంత్రి అనిత తో పాటు ఇతర శాఖల మంత్రులు, ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఇందులో జలవనరుల శాఖలో జీవో 62 అమలుపై చర్చించారు. అలాగే ప్రధానమంత్రి ఆవాస్ యోజన గిరిజన గృహ పథకం పై చర్చించి.. కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే రాష్ట్రంలో గత ఐదేళ్లలో నిర్మాణం ప్రారంభం కాని గృహాల రద్దు చేసే అంశంపై చర్చించారు. సీఆర్‌డీఏ అథారిటీ ఆమోదించిన 23 అంశాలకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. వీటితో పాటుగా సమీకృత పర్యాటక పాలసీ 2024-29కి ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ సంస్మరణ దినంగా పాటించాలని కేబినెట్‌లో నిర్ణయించింది. ఏపీ టెక్స్‌టైల్ గార్మెంట్, ఏపీ మారిటైమ్ పాలసీలకు ఆమోదం తెలిపారు. కాకినాడ పోర్టులో బియ్యం స్మగ్లింగ్‌పై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రతిపాదనపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. కాకినాడ పోర్టు భద్రత సహా తదితర అంశాలపై కేబినెట్‌లో ప్రధానంగా చర్చించారు.

ఏడాది కాంగ్రెస్ పాలనలో దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచాం: కాంగ్రెస్ నేత తొలుపునూరి

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 03: కేవలం ఏడాది కాలంలో సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే తొలి స్థానంలో నిలిచిందని కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణ గౌడ్ అన్నారు.మంగళవారం బాగ్ అంబర్ పేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

తమ ప్రభుత్వంతో రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతుందని, రుణమాఫీలో తెలంగాణ రికార్డ్ సాధించిందని అన్నారు. ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, ఉచిత సిలిండర్, రైతులకు రూ. 500 బోనస్ తో పాటు అనేక సంక్షేమ పథకాలు సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. బీసీల సంక్షేమం కోసం కుల గణన కూడా నిర్వహిస్తుందన్నారు. .కేవలం పది నెలల వ్యవధిలో 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు ఆయన వివరించారు. ప్రతిపక్షాలు ఓర్వలేక కావాలని దుష్ప్రచారం చేస్తున్నాయని ఆయన వియర్శించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శ్రీమంత్ గిరి,తొలుపునూరి నరేష్ కుమార్ గౌడ్, జితేందర్ కురుమ, విజయ్ గౌడ్ తదితరులు ఉన్నారు..

న్యూయార్క్, టోక్యోతోనే హైదరాబాద్ పోటీ..

అంతేకాకుండా.. హైదరాబాద్ జల మండలి ఆధ్వర్యంలో నిర్మించిన మురుగు నీటిని శుద్ధి చేసే ప్లాంట్లను కూడా సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. రూ.669 కోట్ల అంచనాలతో ఈ ప్లాంట్లను ప్రభుత్వం చేపట్టింది. తాగునీటి సరఫరాకు ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ వివిధ ప్రాంతాల్లో రూ.45 కోట్లతో చేపట్టిన 19 రిజర్వాయర్లను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.వీటితో పాటు.. హైదరాబాద్ రోడ్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.1500 కోట్లతో రోడ్లను అభివృద్ధి చేసే ప్యాకేజీతో పాటు గతంలో పెండింగ్లో ఉన్న పనులకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనుసంధానంతో కొత్త ఆన్‌లైన్ బిల్డింగ్ అప్రూవల్, లేఅవుట్ అప్రూవల్ సాఫ్ట్ వేర్‌ను ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ విధానం 2025 ఫిబ్రవరి నుంచి అమల్లోకి రానుంది.

మూసీలో ఆత్మహత్య చేసుకున్నా నిన్ను పట్టించుకోరు.. కిషన్ రెడ్డిపై సీఎం ఫైర్

తదితర పనులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. ట్యాంక్ బండ్ నీళ్లు కొబ్బరినీళ్లలా మారుస్తానని చెప్పి పదేళ్లలో మురికికూపంగా మార్చిన చరిత్ర కేసీఆర్‌దని అన్నారు. రియల్ ఎస్టేట్ దెబ్బతిన్నదని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ పెరిగిందన్నారు. ఆక్రమణదారులను నిద్రలో కూడా హైడ్రా ఉలిక్కిపడేలా చేస్తున్నదన్నారు.

కిషన్‌రెడ్డి మూసీలో పడుకున్నా.. అందులో ఆత్మహత్య చేసుకున్నా ఇక్కడి ప్రజలు ఆయన్ను పట్టించుకోరని సీఎం విమర్శించారు..

పౌర హక్కుల రక్షకులుగా కొత్త క్రిమినల్ చట్టాలు : ప్రధాని మోదీ

ఉండేది. ఆ భయం బాధితుల్లోనే ఉండేది. నేరస్థుల కన్నా బాధితులలోనే చట్టాలు భయాన్ని పెంచేవి. రోడ్డు మీద ఎవరికైనా ప్రమాదం జరిగితే సహాయం చేసేందుకు ప్రజలు భయపడేవారు. డిజిటల్ సాక్ష్యాలు-సాంకేతికత ఏకీకరణతో ఉగ్రవాదంపై పోరాటం చేసేందుకు బలం చేకూరుతుంది. కొత్త వాటి వల్ల చట్టాల్లో ఉండే లొసుగుల ద్వారా ఉగ్రవాదులు, ఉగ్రసంస్థలు ప్రయోజనాన్ని పొందలేవు. అంతేకాకుండా పౌరులందరి ప్రయోజనాల కోసం రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదర్శాలను సాకారం చేసే దిశగా కొత్త చట్టాలు ముందడుగు వేస్తున్నాయి' అని ప్రధాని మోదీ వివరించారు.

దివ్యాంగుల సంక్షేమానికి తన వంతు కృషి: అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 03: దివ్యాంగుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తున్నట్లు అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా అంబర్ పేట మున్సిపల్ మైదానంలో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల సాధికారిక కార్యక్రమనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై.. పలువురు దివ్యాంగులకు వీల్ చైర్లతో పాటు ట్రైసెకిళ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డీఎంసీ మారుతీదివాకర్, యూసీడీ అధికారిని రజిత, కార్పొరేటర్లు విజయ్ కుమార్ గౌడ్, అమృత , కన్నె ఉమ రమేష్ యాదవ్, ,డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు..

అంబర్ పేటలో వరద నీటి పైప్ లైన్ పనులు.. ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 03: అంబర్ పేట నియోజకవర్గం అంబర్ పేట ప్రధాన రహదారిలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద రూ.50 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేస్తోన్న వరద నీటి పైప్ లైన్ పనులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ లోకల్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ తో కలసి ప్రారంభించారు. ముందస్తు చర్యలతో వరద ముంపు సమస్యకు దాదాపు మోక్షం కల్పించామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీగంద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ దుర్గ, అంబర్ పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్, సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు లవంగు ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

జాతీయ, అంతర్జాతీయ, క్రైమ్, వైరల్ న్యూస్
ఈ-పేపర్ తెలుగు డైలీ
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్లు..

X20MAR34500.00CE 137.50% 22.00
BSX20MAR32200.00CE 71.01% 200.000 83.05
EXCL

ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, డిసెంబర్ 03: భారతీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల పవనాలతో పాటు మీడియా, పీఎస్‌యూ బ్యాంక్, బ్లూ చిప్ స్టాక్స్ కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లోకి దూసుకెళ్లాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ పాయింట్ల వద్ద 80,529.20 లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,244.78 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 80,949.10 వరకు పెరిగింది. చివరకు 597.67 పాయింట్ల లాభంతో 80,845.75 వద్ద ముగిసింది. నిఫ్టీ 181.10 పాయింట్లు పెరిగి.. 24,457.15 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,647 షేర్లు పురోగమించగా.. 1,190 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో అదానీ పోర్ట్స్, ఎన్‌టీపీసీ, అదానీ ఎంటర్‌ప్రైజెస్, యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ టాప్ గెయినర్స్ నిలిచాయి. భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, హీరో మోటోకార్ప్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, సన్ ఫార్మా నష్టపోయాయి. సెక్టార్లలో ఎఫ్‌ఎంసీజీ మినహా, మీడియా, పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు ఒక్కొక్కటి రెండు శాతానికిపైగా పెరిగాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కో శాతం చొప్పున వృద్ధిని నమోదు చేశాయి.

ఆమె సాఫ్ట్‌వేర్.. అతడు ఫుడ్ బిజినెస్.. ఇంతకీ ఆ రూమ్‌లో ఏం జరిగిందంటే..?

ఇయ్యాల్టి న్యూస్, క్రైం, డిసెంబర్ 03: విశాఖపట్నంలో విషాదం చోటు చేసుకుంది. అపార్ట్‌మెంట్ పై నుంచి దూకి ఓ ప్రేమ జంట ఆత్మహత్య చేసుకుంది. గాజువాక పోలీస్ స్టేషన్ అక్కిరెడ్డిపాలెంలో చోటుచేసుకుంది. మంగళవారం వెంకటేశ్వర కాలనీ షీలా నగర్ లో అపార్ట్‌మెంట్ పై నుంచి దూకి యువతి, యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ ఘటన అనంతరం స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.. వెంటనే అక్కడికి చేరుకున్న గాజువాక పోలీసులు.. వివరాలు సేకరించారు. మృతులు పిల్లి దుర్గారావు, సాయి సుష్మితాలుగా గుర్తించారు గాజువాక పోలీసులు.. యువకుడు పిల్లి దుర్గారావు రంగా కేటరింగ్ ఓనర్ కాగా.. నూకల సాయి సుస్మిత సాఫ్ట్వేర్ ఉద్యోగి అని పేర్కొన్నారు. దుర్గారావు స్థానికంగా ఫుడ్ బిజినెస్ చేస్తుండగా.. సుస్మిత హైదరాబాద్ లో పనిచేస్తోంది..కాగా.. విశాఖ ప్రేమజంట ఆత్మహత్యలో మరో కోణం బయటపడింది. అమలాపురానికి చెందిన యువతీ, యువకులు.. కొన్నాళ్లుగా విశాఖలో సహజీవనం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే రూమ్‌లో గొడవ పడటం, ఆ తర్వాత ఇద్దరూ బిల్డింగ్ పై నుంచి దూకడం జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. గత కొంత కాలంలో వీరిద్దరూ సహజీవనం చేస్తున్నారని.. ఈ క్రమంలోనే.. సోమవారం ఉదయం అపార్ట్‌మెంట్ పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారని పోలీసులు పేర్కొంటున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఆత్మహత్యకు ముందు రూమ్‌లో గొడవ జరిగినట్లు పేర్కొంటున్నారు. రూమ్‌లో టీవీ రిమోట్, టీ కప్పులు, గాజు సామాగ్రి పగిలి ఉండటంతో.. ఇద్దరి మధ్య గొడవ జరిగి ఉండొచ్చని.. పోలీసులు అనుమానిస్తున్నారు.

బాధ్యతలు స్వీకరించముందే విడిచిపెట్టండి.. లేదంటే నరకం చూపిస్తా: ట్రంప్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 03: హమాస్ ఉగ్రవాద సంస్థకు అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. తాను అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించ ముందే.. హమాస్ తన వద్ద బందీలుగా ఉంచుకున్న ఇజ్రాయెల్ పౌరులను విడుదల చేయాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. దురాగతాలకు పాల్పడే వారికి నరకం చూపిస్తానని ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. ఈ మేరకు ట్రంప్ తన సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో ఓ పోస్ట్ చేశారు. 'అమెరికా అధ్యక్షుడిగా 20 జనవరి 2025న బాధ్యతలు స్వీకరిస్తా. ఈలోగా బందీలను విడుదల చేయాలి. లేని పక్షంలో ఈ దురాగతాలకు పాల్పడే వారికి నరకం చూపిస్తా. చరిత్రలో చూడని పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. వెంటనే బందీలను రిలీజ్ చేయండి' అని పాలస్తీనాకు చెందిన హమాస్ ఉగ్రవాద సంస్థను హెచ్చరించారు. ఇజ్రాయెల్‌పై ఒత్తిడి పెంచేందుకు హమాస్ ఉగ్రవాద సంస్థ అల్ తాజాగా ఓ వీడియోను రిలీజ్ చేసింది. వీడియోలో అమెరికా-ఇజ్రాయెల్ జాతీయుడైన 20 ఏళ్ల ఎడాన్ అలెగ్జాండర్ మాట్లాడుతూ.. తాను 420 రోజులుగా హమాస్ చెరలో బందీగా ఉన్నానని చెప్పాడు. తామంతా భయంతో రోజుకు వెయ్యిసార్లు చస్తున్నామని, తమను త్వరగా విడిపించండని కోరాడు. ఈ వీడియోపై ఎడాన్ తల్లి స్పందిస్తూ.. ప్రధాని నెతన్యాహు తన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ వీడియో పైనే డొనాల్డ్ ట్రంప్ రియాక్ట్ అయ్యారు.

ఇండియా కూటమి చీఫ్‌గా మమతా బెనర్జీ.. "గుడ్ జోక్" అంటూ కాంగ్రెస్ ఎద్దేవా..

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 03: హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి తర్వాత, ఇండియా కూటమిలో విభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ నాయకత్వంపై ఆప్, తృణమూల్ కాంగ్రెస్ సందేహాలను వ్యక్తం చేస్తున్నాయి. ఇదిలా ఉంటే, మమతా బెనర్జీని ఇండియా కూటమి చీఫ్‌గా నియమించాలని తృణమూల్ ఎంపీ కీర్తి ఆజాద్ కొత్త చర్చని లేవదీశారు. ప్రధాని మోడీని ఎదుర్కొనేందుకు మమతా బెనర్జీ సరైన వ్యక్తి అని, ఆమెకు ఆ రికార్డు ఉందని అన్నారు."మమతా బెనర్జీకి మోడీని ఎదుర్కోవడంలో మంచి రికార్డు ఉంది. నరేంద్రమోడీకి ప్రతీసారి పశ్చిమ బెంగాల్‌లో ఓటమి ఎదురైంది. ఇటీవల ఉప ఎన్నికల్లో మొత్తం 5 స్థానాలను టీఎంసీ గెలుచుకుంది. పశ్చిమ బెంగాల్‌కి మోడీ వచ్చిన ప్రతీసారి మమతా బెనర్జీ ఓట్లు పెరుగుతూనే ఉన్నాయి. ఆమె చాలా సీనియర్ నాయకురాలు, తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పగలరు" అని ఆజార్ అన్నారు. అయితే, కీర్తి ఆజాద్ వ్యాఖ్యల్ని కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభ ఎంపీ మాణిక్కం ఠాగూర్ మంగళవారం తిరస్కరించారు. "గుడ్ జోక్" అంటూ ఎద్దేవా చేశారు. ఇటీవల ఇండియా కూటమిలో చీలికలు కనిపిస్తున్నాయి. మంగళవారం గౌతమ్ అదానీ లంచం కేసులో తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీకి చెందిన ఎంపీలు కాంగ్రెస్ చేపట్టిన నిరసనలకు హాజరుకాలేదు. కాంగ్రెస్, ఆప్, ఆర్జేడీ, శివసేన(యూబీటీ), వామపక్షాలు ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నిరసన చేపట్టాయి. ఈ నిరసనలకు టీఎంసీ, ఎస్పీ ఎంపీలు దూరంగా ఉన్నారు.

దేవుడా..! కాళ్ల పారాణి ఆరక ముందే.. ఇంత అన్యాయమా.?

ఇయ్యాల్టి న్యూస్, నల్లగొండ, డిసెంబర్ 03: మూడు ముళ్లు.. ఏడు అడుగులతో ఒకటయ్యారు. ఎన్నో ఆశలతో నూరేళ్ల బంధంలోకి అడుగు పెట్టారు. పెళ్లి వేడుక తాలూకు ఆనందకర జ్ఞాపకాల్లో ఇరు కుటుంబాలు మునిగి ఉన్నారు. కొద్దిసేపట్లో ఇంటికి చేరతామన్న సంతోషం అంతలోనే కనుమరుగైంది. కాళ్ల పారాణి ఆరక ముందే ఆ కుటుంబాల్లో రోడ్డు ప్రమాదం పెను విషాదాన్ని నింపింది.నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం తడకమల్ల గ్రామానికి చెందిన రాచూరి ఉపేందర్ (36)కు కొద్దిపాటి వ్యవసాయంతో వరికోత యంత్రం డ్రైవర్‌గానూ పనిచేస్తున్నాడు. ఉపేందర్‌కు మేళ్లచెర్వు మండలం వెల్లటూరుకు చెందిన గండారపు సూర్యనారాయణ చిన్న కూతురు రత్నకుమారితో నవంబర్ 29న (శుక్రవారం) పెళ్లయింది. ఉపేందర్ ఇంటి వద్ద నిద్రలు అయిపోయిన తర్వాత మలుపు నిద్ర కోసం తీసుకొచ్చేందుకు అమ్మాయి కుటుంబసభ్యులు వెల్లటూరుకు వెళ్లారు. ఆదివారం అమావాస్య కావడంతో సోమవారం(డిసెంబర్ 2) సాయంత్రం వధువు ఇంటిలో నిద్ర చేసేందుకు నవ వధువులు తడకమల్ల నుంచి వెల్లటూరుకు బైక్ పై, బంధువులు క వెనుక ఆటోలో బయలుదేరారు. మరో 10 నిమిషాల్లో వెల్లటూరు ఇంటికి చేరుకుంటారనగా మేళ్లచెరువు సమీపంలో వీరు ప్రయాణిస్తున్న బైక్ ఘోర ప్రమాదానికి గురైంది. రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ఓ గడ్డి ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఉపేందర్ ఢీకొట్టాడు. బైక్ వేగంగా నడపడం, రాత్రిపూట ఆగివున్న ట్రాక్టర్ కనిపించక పోవడంతో ఈ ప్రమాదం సంభవించింది. ట్రాలీకి బలంగా తగలడంతో ఉపేందర్ తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. రత్నకుమారికి తీవ్ర గాయాలయ్యాయి. వెనకనే ఆటోలో వస్తున్న కుటుంబ సభ్యులకు రత్నకుమారి బలమైన గాయాలతో అపస్మారక స్థితిలో రోడ్డుపై పడి ఉండగా, ఆమె పక్కనే రక్తపు మడుగులో ఉపేందర్ విగతజీవిగా కన్పించడంతో బోరున విలపించారు. తీవ్రగాయాలైన రత్న కుమారిని ఖమ్మంలోని ఆస్పత్రికి తరలించారు. నవ వధువు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టా డుతోంది. ఆమె పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు పేర్కొన్నారు. పెళ్లయిన నాలుగు రోజులకే ఇరు కుటుంబాల్లో రోడ్డు ప్రమాదం విషాదం నింపడం స్థానికులను కలిచివేసింది. కాగా, ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఉపేందర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

చిన్న పోరన్ని ప్రేమలో దింపిన 25 ఏండ్ల టీచర్.. సీన్ కట్ చేస్తే..!

ఇయ్యాల్టి న్యూస్, క్రైం, డిసెంబర్ 03: ఆమె ఒక పాఠశాలలో టీచర్..! వయస్సు 25 ఏళ్లు..! అతనో మైనర్ బాలుడు..! వయసు 16 ఏళ్లు..! ఇద్దరూ సోషల్ మీడియాలో ఒకరికొకరు పరిచయం అయ్యారు..! ఆ పరిచయం ప్రేమగా మారింది..! బాలుడి తల్లిదండ్రులకు తెలియకుండా ఇద్దరూ పెళ్లి కూడా చేసుకున్నారు..! విషయం తెలుసుకున్న బాలుడి పేరెంట్స్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల ఉత్తరాఖండ్ రాష్ట్రంలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.వివరాల్లోకి వెళ్తే.. ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌కు చెందిన 25 ఏళ్ల యువతి స్థానికంగా ఓ పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తోంది. ఆమెకు సోషల్ మీడియా ద్వారా మీరట్‌కు చెందిన 16 ఏళ్ల బాలుడు పరిచయమయ్యాడు. ఆ తర్వాత ఇద్దరూ ఒకరి మొబైల్ నెంబర్ ఒకరికి ఇచ్చుకున్నారు. తరచూ ఫోన్‌లలో మాట్లాడుకున్నారు. దాంతో వారి పరిచయం కాస్త ప్రేమగా మారింది.తర్వాత ఆ టీచర్ కారులో మీరట్‌కు వచ్చి బాలుడిని వెంట తీసుకెళ్లింది. ఘజియాబాద్‌లో అతడిని రిజిస్టర్డ్ మ్యారేజ్ చేసుకుంది. అందుకోసం బాలుడు మేజర్ అన్నట్లుగా ఫేక్ డాక్యుమెంట్‌లు సృష్టించింది. ఇంతలో కొడుకు పెళ్లి విషయం తెలుసుకున్న పేరెంట్స్ పోలీసులను ఆశ్రయించారు. ఆ టీచర్ తమ కుమారుడికి మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుందని, తమ కుమారుడి మైనర్ అయినా మేజర్ అన్నట్లుగా తప్పుడు డాక్యుమెంట్‌లు సృష్టించిందని ఆరోపించారు.కానీ మీరట్‌లోని లిసాడా గేట్ ఏరియా పోలీసులు వారి ఫిర్యాదును పట్టించుకోలేదు. దాంతో బాధితులు విషయాన్ని మీరట్ అడిషనల్ డీజీ ధ్రువ్‌కాంత్ దృష్టికి తీసుకెళ్లారు.

ఆయన ఆదేశాల మేరకు లిసాడా గేట్ ఏరియాలో పోలీసులు కేసు నమోదు చేసి ఘటనపై దర్యాప్తు చేపట్టారు. పోలీసుల దర్యాప్తులో బాలుడు మైనర్ అని తేలితే వారి పెళ్లి రద్దయ్యే అవకాశం ఉంది. ఒకవేళ మైనర్ అని రుజువు కాకపోతే వారి పెళ్లి చట్టబద్ధం కానుంది.

కన్నీళ్లకే కష్టాలు..! లారీ ప్రమాద ఘటనలో ఒక్కో కుటుంబానిది.. ఒక్కొక్క కథ..!

ఇయ్యాల్టి న్యూస్, చేవెళ్ల, డిసెంబర్ 03: రంగారెడ్డి జిల్లాలోని హైదరాబాద్ %-% బీజాపూర్ హైవే రోడ్డుపై లారీ బీభత్సంలో నలుగురు ప్రాణాలు కోల్పోయిన ఘటన తెలిసిందే..! ఈ ఘటనతో మృతుల కుటుంబాలలో తీరని విషాదం నెలకొంది. ఒకరు తమ పెద్దదిక్కును కోల్పోవడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తుంటే, మరొక కుటుంబంలో కన్నతల్లిని కోల్పోయారు. ఇటీవల పరీక్షలు రాసి రైల్వే ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న ఓ సోదరుడు.. పని కోసం వచ్చిన కొడుకు.. ఇలా వారి వారి కుటుంబాలలో ఒక్కొక్కరు ఈ ప్రమాదంలో మృత్యువాత పడ్డారు.. సోమవారం(డిసెంబర్ 2) మధ్యాహ్నం కూరగాయలు అమ్మేందుకు ఇంట్లో నుంచి వచ్చిన వారంతా లారీ రూపంలో వచ్చిన మృతు శకటానికి బలయ్యారు. ఆలూరు గ్రామానికి చెందిన రాములు ఈ లారీ ప్రమాదపు ఘటనలో మృతి చెందాడు. ఈ మధ్యకాలంలోనే రాములు ఉన్న పొలాన్ని అమ్మి, ఇల్లు కట్టుకున్నాడు. కూతురు పెళ్లిని ఘనంగా చేయాలని అనుకున్నాడు. అంతలోనే మృత్యువు రూపంలో వచ్చిన లారీ వారి కుటుంబంలో తీరని శోకాన్ని మిగిల్చింది. తండ్రి లేడు అన్న విషయాన్ని ఆ కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇంటి పెద్ద దిక్కు లేకపోవడంతో ఆ కుటుంబం భవిష్యత్తు ఇప్పుడు వర్ణనాతీతంగా మారింది. తన తండ్రి లేని బ్రతుకు తమకు వద్దని కన్నీరు మున్నేరుగా వినిపిస్తున్నారు రాములు కుటుంబ సభ్యులు.అదే గ్రామానికి చెందిన కృష్ణా అనే యువకుడు, తన తల్లి తండ్రి అన్నదమ్ములతో కలిసి పొలం పనులకు వెళ్లారు. ఆ తర్వాత టమాటాల బాక్సులు తెచ్చేందుకు రోడ్డు మీదకు రాగా, లారీ ఒక్కసారిగా దూసుకువచ్చింది. దీంతో కృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. ఇప్పుడే వస్తానని చెప్పిన కొడుకు కానరాని లోకాలకు వెళ్లడంతో ఆ కుటుంబంలో తీరని విషాదం నెలకొంది. ఇటీవల కాలంలోనే కృష్ణ రైల్వే జాబ్స్ పరీక్షలు రాశాడు. చాలా బాగా రాశానని అతని సోదరి అరుణతో చెప్పుకున్నాడు. కానీ అంతలోపే కృష్ణ మృతితో వారి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.ఇక ఖానాపూర్‌లో నివసిస్తున్న శ్యామల సుజాత రోజులానే కూరగాయలు అమ్మేందుకు వచ్చింది. అంతలోనే మృత్యువులా దూసుకొచ్చిన లారీ వాళ్ల కుటుంబంలో తీరని విషాదాన్ని మిగుల్చింది. శ్యామల సుజాతకు ఒకే ఒక్క కొడుకు డిగ్రీ పూర్తి చేసుకున్నాడు. తన తల్లి లేదని తెలియడంతో జీర్ణించుకోలేకపోతున్నాడు. మరోవైపు హైదరాబాద్ నుంచి పని కోసం వచ్చిన జమీల్ అనే యువకుడు ఈ లారీ ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విధంగా నాలుగు కుటుంబాలలో ఒక్కొక్కరిని కోల్పోయారు. అయితే ఈ ప్రమాదం అతివేగంతో పాటు సింగిల్ రోడ్ ఉండడంతో ప్రమాదానికి కారణంగా భావిస్తున్నారు. ఒక్కసారిగా రద్దీ పెరగడం, వాహనాలు ఓవర్టేక్ చేయడం ప్రధాన సమస్య అని స్థానికులు చెబుతున్నారు. తరచూ ఇక్కడ రోడ్డు ప్రమాదాలు భయాందోళనకు గురిచేస్తున్నాయని ఖచ్చితంగా రోడ్డును వెడల్పు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ పేరు ఖరారు..!

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 03: మహారాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటుపై మహాయుతి కూటమి ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మహా ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ పేరు ఖరారైనట్లు సమాచారం. రేపు 5న మహారాష్ట్ర కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం జరగనున్నట్లు తెలుస్తోంది. ఇక ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఉప ముఖ్యమంత్రి పదవిని తీసుకోనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈసారి కూడా ఇద్దరు డిప్యూటీ సీఎంలు ఉండనున్నారు. షిండే తో పాటు ఎన్సీపీ నేత అజిత్ పవార్ కూడా రేపు 5న ప్రమాణస్వీకార చేయనున్నారు. బీజేపీకి 21-22 మంత్రిత్వశాఖలు దక్కనున్నట్లు తెలుస్తోంది. శివసేన 16 మంత్రిత్వశాఖలు కోరగా.. 12 ఇచ్చేందుకు అంగీకరించినట్లు సమాచారం. అలానే ఎన్సీపీకి 9-10 మంత్రిత్వశాఖలు ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

బీజేపీ శాసనసభాపక్ష నేతల మీటింగ్...

బుధవారం బీజేపీ శాసనసభాపక్ష నేతల సమావేశం జరగనుంది. ఇందులో కొత్త సీఎంను ఎమ్మెల్యేలు ఎన్నుకోనున్నారు. ఈ క్రమంలోనే మహారాష్ట్ర పరిస్థితులను పర్యవేక్షించడానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీలను పరిశీలకులుగా కాషాయపార్టీ అధిష్ఠానం నియమించింది. సీఎం పదవి, శాఖల కేటాయింపుపై మహాయుతి కూటమి మధ్య గత కొంతకాలంగా ప్రతిష్టంభన నెలకొంది. ఉప ముఖ్యమంత్రి పదవి తనకు వద్దని, హోంశాఖను కేటాయించాలని షిండే పట్టుబట్టినట్లు వార్తలు వచ్చాయి. అయితే, ఎన్డీఏ నేత రాందాస్ అథవాలే షిండేతో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఇక, గత కొంతకాలం జ్వరం, గొంతునొప్పితో బాధపడుతున్నారు. ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో థానేలోని ఆస్పత్రిలో చేరారు. టెస్టుల తర్వాత ఆయన విడుదలయ్యారు. ప్రస్తుతం, ఆరోగ్యం బాగానే ఉందని మీడియాతో చెప్పారు.

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

‘చూసి ముర్వాలె’

బుధవారం 04 -12-2024

మేఘా శుక్లా... అందాల ఆరబోత

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 03: నటి మేఘా శుక్లా హాట్ అందాలు ఆరబోసింది.. తాజాగా హాట్ షూట్ చేసి ఫోటోలు అభిమానులతో పంచుకుంది. అవి నెట్టింట్లో వైరల్ గా మారాయి

TOO MUCH LOVE CAN BE SCARY
30 JAN IN THEATRES
Ram Gopal Varma's
Saaree

పుష్ప 2 క్లియర్ ప్రూఫ్.. శారీ పోస్టర్‌తో ఎక్స్‌లో రాంగోపాల్ వర్మ

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 03: రాం గోపాల్ వర్మ డెన్ నుంచి వస్తున్న చిత్రం ‘శారీ’ .సైకలాజికల్ థ్రిల్లర్ రాబోతున్న ఈ చిత్రానికి గిరి కృష్ణకమల్ దర్శకత్వం వహిస్తున్నాడు. రవి వర్మ నిర్మిస్తుండగా.. సత్య యాదు, ఆరాధ్య దేవి హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. కాగా అల్లు అర్జున్ నటిస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్. డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న నేపథ్యంలో సినిమాపై క్రేజ్ రోజురోజుకీ పెరిగిపోతుంది. వర్మ అంటే పబ్లిసిటీకి కేరాఫ్ అడ్రస్ అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా పుష్ప 2 ఫీవర్‌ను క్యాష్ చేసుకుంటూ హాట్ టాపిక్‌గా నిలుస్తున్నాడు వర్మ. పుష్ప 2 ది రూల్‌కు వస్తున్న మెగా క్రేజ్.. అల్లు కొత్త మెగా అని చెప్పే క్లియర్ ప్రూఫ్. హే అల్లు అర్జున్ నువ్వు బాహుబలివి కాదు.. కానీ స్టార్ల మెగాబలివి.. అంటూ కండలు తిరిగిన చేతి ఎమోజీని ఎక్స్‌లో ట్వీట్ చేశాడు వర్మ . ఇప్పుడు వర్మ చేసిన ఈ ట్వీట్ అందరి అటెన్షన్‌ను తనవైపునకు తిప్పుకుంటోంది.

పుష్ప 2 ఎఫెక్ట్ ఏ సినిమాలపై పడుతుంది?

ఈ ఇయర్ ఎండింగ్ కష్టమేనా?

బచ్చల మల్లి
PUSHPA 2
ROBINHOOD

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 03: అల్లు అర్జున్ పుష్ప 2 సినిమాకు టికెట్ రేట్లు భారీగా పెంచిన సంగతి తెలిసిందే. ప్రీమియర్ షో ఒక్కో టికెట్ ధర 1100 నుంచి 1200 వరకు ఉంది. ఇక బెనిఫిట్ షోలు, మొదటి నాలుగు రోజులు 350 నుంచి 500 పైనే ఉన్నాయి టికెట్ ధరలు. ఫ్యాన్స్ ఈ రేట్లతో సినిమా చూసినా ఫ్యామిలీలు వెళ్లాలంటే ఆలోచిస్తున్నారు. ఒక ఫ్యామిలీలో కనీసం నలుగురు ఉన్నా నలుగురు సినిమాకు వెళ్తే 2000 ఈజీగా అయిపోతాయి. దీంతో పుష్ప 2 టికెట్ రేట్ల పై సాధారణ ప్రేక్షకులలో చర్చ జరుగుతుంది. ఒకవేళ అందరూ పుష్ప 2 సినిమాకు ఇంతేసి టికెట్ రేట్లు పెట్టుకొని వెళ్తే ఈ నెలలో తర్వాత వచ్చే సినిమాలకు మళ్ళీ కష్టమే. ఒక ఫ్యామిలీ అయినా యూత్ అయినా ఇప్పుడు 2000 ఒక్క సినిమాకే ఖర్చుపెడితే తర్వాత వచ్చే సినిమాలకు డబ్బులు పెట్టి చూస్తారా అనేది సందేహమే. ఈ నెలలో పుష్ప తర్వాత చెప్పుకోదగ్గ సినిమాలు అల్లరి నరేష్ బచ్చలమల్లి, ప్రియదర్శి సారంగపాణి జాతకం, ఉపేంద్ర , నితిన్ రాబిన్ హుడ్ సినిమాలు ఉన్నాయి. ఇవి కాక చిన్న సినిమాలు మరో అరడజను ఉన్నాయి.చిన్న సినిమాలు పక్కన పెట్టినా నితిన్, అల్లరి నరేష్ సినిమాలు చూద్దామనుకున్నా మళ్ళీ వాటి టికెట్ ధర కనీసం 200 నుంచి ఉంటుంది. ఆ టైంకి ఫ్యామిలీతో వెళ్లాలంటే 1000 రూపాయలు ఖర్చుపెట్టాల్సిందే. అసలే క్రిస్మస్ హాలిడేస్ ఉన్నాయి. ఆ హాలిడేస్ లో సినిమాలు ప్రిఫర్ చేసేవాళ్ళు కూడా ఉంటారు. మరి ఇప్పుడు పుష్ప సినిమాకు ఇంత ఖర్చుపెట్టి మళ్ళీ అది కూడా నెలాఖరున సినిమాలకు వెళ్తారా అనేది పెద్ద సందేహమే. దీంతో పుష్ప 2 సినిమా టికెట్ రేట్లు ఈ నెలలో వచ్చే మిగిలిన సినిమాల కలెక్షన్స్ ఎఫెక్ట్ చూపిస్తుందని అంటున్నారు.

చూస్తే వావ్ అనాల్సిందే... స్విమ్ సూట్లో షానాయ కపూర్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 03: సెక్సీ బాంబ్ షానియా కపూర్ స్విమ్ సూట్లో వావ్ అనిపించేలా తాజాగా పిక్స్ వదిలింది. అవి చూసి అభిమానులు రకరకాలుగా కామెంట్లు చేస్తున్నారు.

మీసం మెలేసిన హరిహరవీరమల్లు.. వీడియో వైరల్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 03: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కు ఇచ్చిన మాట ప్రకారం ఓ వైపు రాజకీయాల్లో ప్రజలకు సేవ చేస్తూనే మరో వైపు సినిమా షూటింగ్స్‌లో కూడా పాల్గొంటున్నారు. ముందుగా హరిహర వీరమల్లు సినిమాను పూర్తి చేసే పనిలో ఉన్నాడు. జ్యోతి కృష్ణ డైరెక్షన్‌లో వస్తున్న ఈ చిత్ర లాస్ట్ షెడ్యూల్ లో పవన్ పాల్గొంటున్నారు. మంగళగిరిలో వేసిన ప్రత్యేక సెట్‌లో యాక్షన్ సీక్వెన్స్‌ను తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఓ ఫోటోషూట్‌కు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఎందుకంటే ఈ షూట్ కోసం భారతీయ తొలి పాటోమెట్రిక్ 3 డీ స్కానింగ్ టెక్నాలజీ వినియోగించారు. రౌండప్‌గా ఉన్న లైట్లు, కెమెరాల మధ్య నిలబడిన హరిహరవీరమల్లు మీసం మెలేస్తున్న విజువల్స్ అదిరిపోయాయి. ఈ మూవీలో నిధి అగర్వాల్ కథానాయిక. బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ లు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఎంఎం కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రం మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 03 : లేలేత అందాల షోతో అవనీత్ కౌర్ పోరగాళ్ల హృదయాలను కొల్లగొట్టేస్తోంది. గ్లామర్ డోస్ రెట్టింపు చేసి పరువాలన్నీ ప్రదర్శిస్తోంది. వరుస సినిమాలతో పాటు సీరియల్స్, వెబ్ సిరీస్‌లతో ఫుల్ జోరులో ఉంది. తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన పిక్స్ వైరల్ అవుతున్నాయి.

అవనీత్ కౌర్ లేలేత అందాలు ... ఫోరగాళ్లు ఫిదా

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 03 : టాలీవుడ్ మాస్ మహారాజ్ రవితేజ హీరోగా వచ్చిన ‘నేల టికెట్’ గుర్తుండే ఉంటుంది. కళ్యాణ్ కృష్ణ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రవితేజ సరసన మోడల్ మాళవిక శర్మ నటించింది. ఈ సినిమాలో మాళవిక తన అందాలతో అదరగొట్టిన.. సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తాకొట్టడంతో.. ఈ భామ ఎవరికీ తెలవకుండా పోయింది. అయితే అమ్మడు అందానికి ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. తన సూపర్ ఫిగర్‌తో ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. కుర్రకారుకు మతులు పోయేలా చేస్తోంది.

సెక్సీ ఫిగర్‌తో ప్రాణాలు తీస్తూ... హాట్ హాట్‌గా మాళవిక శర్మ...

PUBLISHED PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA.. Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad, Telangana-500013.
RNI NO. T/TG/2024/1093.. Mobile No : 7013794396, 9949152338, Website : www.eyyaltynews.com EMAIL.. ramannews9@gmail.com